❖ నేను నా దేశానికి ప్రతిజ్ఞ చేస్తున్నాను.

❖ నేను నీటిని ఆదా చేస్తాను. మిగతా వారు కూడా ఆదా చేసేలా ప్రోత్సాహిస్తాను.

❖ పళ్ళు తోముకోవడం, గడ్డం గీసుకోవడం, బట్టలు తడపడం, గిన్నెలు కడగడం మరియు స్నానం చేయడం మొదలగు సమాయాలలో కుళాయి వదిలి ఉంచకుండా అవసరమైన మేరకే నీటిని వాడడం ద్వారా నీటి వృధాను అరికడతాను.

❖ గిన్నెలు కడిగిన నీటిని మరియు వర్షపు నీటిని తోటపనికి ఉపయోగించి, మంచి నీటిని ఆదా చేస్తాను.

❖ కాళ్ళు చేతులు కడిగేటప్పుడు కుళాయి వదిలి ఉంచకుండా మగ్గుతో నీటిని వాడడం ద్వారా నీటి వృధాను అరికడతాను.

❖ మలమూత్ర విసర్జన సమయాలలో నాణ్యమైన ఫ్లషింగ్ ఉపకరణాలను వాడడం ద్వారా నీటి వృధాను అరికడతాను.

❖ వాహనాలను కడిగే సమయంలో హౌస్ పైపును వదిలి ఉంచకుండా బకెట్ మరియు తడి గుడ్డను ఉపయోగించి నీటిని ఆదా చేస్తాను.

❖ ఇంటిలో నీటి సరఫరాకు నాణ్యమైన, నీటిని సమర్ధవంతంగా ఆదా చేసే ఉపకరణాలను మాత్రమే వాడతాను.

❖ మా ఇంటిలో, మా వీధిలో మరియు మా వాడలోని కుళాయి మరియు నీటి పైపు లైను లీకేజీలను గమనించి వృధాగాపోయే  నీటిని ఆదా చేయడానికి పురపాలక సంఘానికి సహకరిస్తాను.

❖ వర్షపు నీటిని పట్టి, ఆ నీటిని త్రాగడానికి, పంటకు మరియు స్నానానికి తప్ప మిగిలిన అవసరాలకు వాడుకుంటాను.

❖ వాననీరు, ఇంటి అవసరాలకు వాడిన నీరు భూమిలోనికి ఇంకునట్లుగా వీలైనచోట ఇంకుడు గుంతల ఏర్పాటుకు ప్రయత్నిస్తాను.

❖ చెరువులు, దొరువులు, తటాకాలు వంటి నీటి వనరులు కనుమరుగైపోకుండా వాటిని పరిరక్షించడానికి శాయశక్తులా కృషి చేస్తాను.

❖ నీటి ఆదా కోసం చేసే యజ్ఞంలో అందరిని కలుపుకొని ఉత్సాహంతో ముందుకు పోతానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.